స్ట్రాంగ్ రూమ్ వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలి : కలెక్టర్

రామగిరి, నవంబర్ 15 : గ్రూప్-3 పరీక్షల మెటీరియల్స్‌ను భద్రపరిచిన స్ట్రాంగ్ రూమ్‌ల వద్ద పటిష్ట భద్రత ఏర్పాటు చేయాలని కలెక్టర్ ఇలా త్రిపాఠి అధికారులను ఆదేశించారు. నల్లగొండలోని ఎన్జీ కళాశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూమ్‌లను శుక్రవారం ఆమె పరిలించి అధికారులకు తగు సూచనలు చేశారు. అనంతరం పరీక్షలకు సంబంధించిన భద్రత, చీఫ్ సూపరిండెంట్, ఇన్విజిలేటర్లకు శిక్షణ ఇవ్వాలని ఆదేశించారు. ఆమె వెంట ఏసీ శ్రీనివాస్, ఆర్‌డీఓ అశోక్‌రెడ్డి, డీఎస్పీ శివరామి రెడ్డి, తాసీల్దార్ శ్రీనివాస్ ఉన్నారు.

ఓటమితో కుంగిపోవద్దు : ఎస్పీ శరత్ సి.పవార్

విజేతలకు బహుమతులు అందిస్తున్న ఎస్పీ శరత్ చంద్ర పవార్

నీలగిరి, నవంబర్ 15 : గెలుపు ఓటములు అనేవి సహజమని, ఓటమితో కుంగిపోకుండా దాన్ని పాజిటివ్‌గా తీసుకుని ముందుకు సాగాలని ఎస్పీ శరత్ సి.పవార్ అన్నారు. జిల్లా పోలీస్ శిక్షణ కేంద్రంలో 9 నెలల పాటు ఉండి ఈ నెల 21న శిక్షణ పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో ట్రైనీ కానిస్టేబుళ్లకు శుక్రవారం స్పోర్ట్స్ అండ్ గేమ్స్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమం ముగింపునకు ఎస్పీ ముఖ్య అతిథిగా హాజరై విజేతలకు బహుమతులు అందించి మాట్లాడారు. క్రీడల వల్ల నాయకత్వ లక్షణాలు పెరుగుతాయని, ఇవి విధి నిర్వహణలో ఎంతగానో దోహదపడతాయన్నారు. క్రీడల వల్ల మానసిక ఉల్లాసంతో పాటు శారీరక ధృఢత్వం, ఆయుష్షు పెరుగుతుందన్నారు. జీవితంలో కఠినమైన పరిస్థితి ఎదుర్కోవాల్సి వచ్చినప్పుడు క్రీడలు చాలా ఉపయోగపడతాయన్నారు. మీ లక్ష్యాలను ఇంతటితో ఆపకుండా నిరంతరం కొనసాగించాలని, ఉన్నత ఉద్యోగాలు సాధించాలని కోరారు. కార్యక్రమంలో డీటీసీ అడిషనల్ ఎస్పీ రమేశ్, డీటీసీ డీఎస్పీ విఠల్‌రెడ్డి, నల్లగొండ డీఎస్పీ కొలను శివరాంరెడ్డి, సీఐలు రాజశేఖర్‌రెడ్డి, రాజు ఆర్ఐ హరిబాబు, ఎస్ఐలు ప్రవీణ్, భరత్, శ్రీను, ఆర్ఎస్ఐ అఖిల్ ఇండోర్, అవుట్‌డోర్ వ్యాయామ ఉపాధ్యాయులు, ట్రైనీ కానిస్టేబుళ్లు ఉన్నారు.

పుస్తక పఠనం నిరంతర ప్రక్రియ

- అదనపు కలెక్టర్ శ్రీనివాస్

పుస్తక ప్రదర్శనను తిలకిస్తున్న అదనపు కలెక్టర్ జి. శ్రీనివాస్

రామగిరి, నవంబర్ 15 : పుస్తక పఠనం వయస్సుతో నిమిత్తం లేకుండా నిరంతరం జరిగే ప్రక్రియ అని అదనపు కలెక్టర్, జిల్లా గ్రంథాలయ సంస్థ పర్సన్ ఇన్‌చార్జి జి. శ్రీనివాస్ అన్నారు. పట్టణ కేంద్ర గ్రంథాలయంలో 57వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల్లో భాగంగా శుక్రవారం పుస్తక ప్రదర్శనను ఆయన ప్రారంభించి మాట్లాడారు. మారిన పరిస్థితులకు అనుగుణంగా పుస్తకాలను పాఠకులకు అందుబాటులో ఉంచాలన్నారు. గ్రంథాలయంలో చదివి టీచర్ ఉద్యోగాలు పొందినవారికి సన్మానం చేశారు. కార్యక్రమంలో ప్రతీక్ ఫౌండేషన్ సీఈఓ మారం గోనారెడ్డి, గ్రంథాలయ సంస్థ కార్యదర్శి బి. బాలమ్మ, రచయిత కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, అసిస్టెంట్ లైబ్రేరియన్ పుట్ట నాగయ్య, ఎం. శ్రవణ్‌కుమార్, ఎం. నిర్మలాదేవి, తదితరులు పాల్గొన్నారు.

బిర్సాముండా జయంతి

- హాజరైన ఎమ్మెల్యే బాలూనాయక్

బిర్సా ముండా చిత్రపటానికి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బాలూనాయక్

చందంపేట(దేవరకొండ), నవంబర్ 15 : పట్టణంలోని బంజారా భవన్‌లో గిరిజన గౌరవ దినోత్సవం, భగవాన్ బిర్సాముండా 150వ జయంతిని శుక్రవారం నిర్వహించారు. ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతిప్రజ్వలన చేయగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ధర్తీ ఆబా జన జాతీయ గ్రామ ఉత్సర్ష్ అభియాన్ పథకాన్ని ప్రారంభించారు. వసతుల్లేని గిరిజన ప్రాంతాల్లో కనీస సౌకర్యాలు కల్పించడమే పథకం ఉద్దేశం. ఇందుకు రూ.79,159 కోట్లతో దేశంలో గల 26రాష్ట్రాలు, 4 కేంద్ర పాలిత ప్రాంతాల్లోని 63,843 గ్రామాల్లో నివసిస్తున్న 700లకుపైగా గిరిజన తెగలకు గాను కనీస వసతులు కల్పనకు ఈ పథకం ప్రారంభించారు. నల్లగొండ జిల్లాలోని 52 గిరిజన గ్రామాలు, తండాలను ఎంపిక చేయడం జరిగిందని ఎమ్మెల్యే బాలూనాయక్ తెలిపారు. అంతకుముందు బిర్సా ముండా చిత్రపటానికి ఎమ్మెల్యే నివాళులర్పించారు. కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ ఆలంపల్లి నర్సింహ, మాజీ ఎంపీపీ బిక్కునాయక్, పార్వతిచందునాయక్, నాయకులు పాల్గొన్నారు.

నార్కట్‌పల్లి : స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జిల్లా నెహ్రూ యువకేంద్ర ఆధ్వర్యంలో బీర్సా ముండా జయంతి వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ మహమ్మద్ ఇస్మాయిల్, కొండా నాయక్, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

బహిరంగ ప్రకటన

సాధారణ ప్రజలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా, **1. శ్రీ వనపర్తి మురళి, తండ్రి: యాదగిరి, 2. సముద్రాల జ్ఞానేశ్వర్, తండ్రి: పాండురంగయ్య మరియు 3. చిదిర్ల వెంకటేశ్వర్లు, తండ్రి: స్వర్లీయ మట్టయ్య**కు చెందిన చెన్నారం గ్రామం, కొండమల్లేపల్లి మండలం, నల్గొండ జిల్లా వద్దగల సర్వే నెం. 102/ఆ/3/1లో ఎక. 0.13 గుంటలు, సర్వే నెం. 102/ఆ/4/1లో ఎక. 0.13 గుంటలు మరియు సర్వే నెం. 102/ఆ/2/1లో ఎక. 0.14 గుంటలు, మొత్తం ఎక. 1.00 గుంటల విస్తీర్ణపు వ్యవసాయ భూమి యావత్తు (సరిహద్దులు: ఉత్తరం: ఆర్.తులిస్య మరియు ఇతరులు, దక్షిణం: హైదరాబాద్ నుండి సాగర్ PWD రోడ్, తూర్పు: ఆర్.రాములు మరియు ఇతరులు, పడమర: కె.రూపా కిరణ్మయి)ను నా క్లయింట్ కొనుగోలు చేయాలని ఉద్దేశిస్తున్నారు.

ఇంతకుముందు సదరు ఆస్తి శ్రీ రమావత్ గోపా, తండ్రి: శ్రీ కేవులకు చెందినది, కానీ రెవెన్యూ రికార్డ్స్‌లో శ్రీ గుర్రం గోపా, తండ్రి: శ్రీ కేవులగా పేర్కొనబడినది. సదరు శ్రీ గుర్రం గోపా, తండ్రి: శ్రీ కేవుల మరియు శ్రీ రమావత్ గోపా, తండ్రి: శ్రీ కేవుల ఒకే వ్యక్తికి చెందినవి, అతను మరణించారు.

ఎవరికైనా పై సదరు విషయానికి సంబంధించి ఏదేని అభ్యంతరం లేదా ఇతర సమాచారం కలిగి ఉన్నచో వారు సదరు ప్రకటన తేదీ నుండి ఏడు (7) రోజులలోగా వ్రాతపూర్వకంగా అభ్యంతరాలను మరియు అన్ని సంబంధిత డాక్యుమెంట్లతో దిగువ సంతకందారును సంప్రదించవచ్చును, ఎలాంటి అభ్యంతరాలను అందనిచో ఎటువంటి క్లెయిమ్‌లు లేవని భావించబడును మరియు ఆతరువాత అందిన ఏవేని క్లెయిమ్‌లు పరిగణించబడవు.

నా క్లయింట్ సేల్ డీడ్ రిజిస్ట్రేషన్‌తో ముందుకు సాగుతారు.

సం/- దేవకర్.పి, అడ్వకేట్
ప్లాట్ నెం. 180/P, త్రిమూర్తి కాలనీ, రోడ్ నెం. 4, మహేంద్ర హిల్స్, సికింద్రాబాద్-500 026,
మొబైల్ నెం. 9849025380.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

– సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్

వేములపల్లి, నవంబర్ 15 : రైతులు తమ ధాన్యాన్ని ప్రభుత్వ ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి సద్వినియోగం చేసుకోవాలని సబ్ కలెక్టర్ నారాయణ్‌అమిత్ అన్నారు. మండలంలోని ఆమనగల్లు గ్రామంలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆయన పరిశీలించి మాట్లాడారు. ఆయన వెంట డీటీసీ ఎస్ జావిద్, ఏపీఎం నిజామొద్దిన్, సీసీ రమణయ్య, ఉన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

నల్లగొండ సిటీ, నవంబర్ 15 : విద్యుత్ లైన్లకు అడ్డుగా ఉన్న చెట్లను తొలగించుటకు గాను పట్టణంలోని పలు ప్రాంతాల్లో శనివారం విద్యుత్ సరఫరాను నిలిపివేయనున్నట్లు అధికారులు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 8:30 నుంచి 12.30 గంటల వరకు ప్రకాశం బజార్, మిర్యాలగూడ రోడ్డు, ఎస్ఆర్ గార్డెన్, మాన్యంచెల్క, ఆర్టీసీకాలనీ, బస్టాండ్, శ్రీనివాసకాలనీ, గొల్లగూడ, పెద్దబండ, కలెక్టరేట్, ఫారెస్ట్ ఆఫీస్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ నిలిపివేయనున్నట్లు పేర్కొన్నారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్
NAMASTHE TELANGANA CLASSIFIEDS

WANTED
★హరేకృష్ణ హోంకేర్, హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-338958-All

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మరి "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...
ప్రతి 4 లైన్ల క్లాసిఫైడ్‌కు 200/- ప్రతి అదనపు లైన్‌కు 50/-
Note: 3+1 Scheme Available Minimum 4 Lines, Extra Line - Extra Amount
నమస్తే తెలంగాణ యూనిట్ కార్యాలయం, గ్రా: చర్లపల్లి, మం: నల్లగొండ.
నల్లగొండ : 9182777626 | నల్లగొండ : 9182777635 | దేవరకొండ : 9182777635
హాలియా : 9182777059 | మిర్యాలపేట : 9182777630 | భువనగిరి : 9182777638
మిర్యాలగూడ : 9182777059 | భోంగిర : 9182777636 | తొలుకట్ట : 9182777638

నల్లగొండలోని పానగల్ ఛాయా సోమేశ్వరాలయంలో జ్వాలా తోరణం అంటిస్తున్న కలెక్టర్ ఇలా త్రిపాఠి

నార్కట్‌పల్లి : చెర్వుగట్టులో స్వామివారికి ప్రత్యేక పూజలు చేస్తున్న జిల్లా ఫస్ట్‌క్లాస్ మెజిస్ట్రేట్ శిలిష, మొబైల్ ఫస్ట్ క్లాస్ మెజిస్ట్రేట్ సౌందర్య

నకిరేకల్ : రామలింగేశ్వర స్వామి ఆలయంలో శివలింగానికి పాలాభిషేకం చేస్తున్న ఎమ్మెల్యే వీరేశం-పుష్ప దంపతులు

ఘనంగా కార్తిక పౌర్ణమి

- కిటకిటలాడిన ఆలయాలు
- కనుల పండువగా జ్వాలాతోరణం
- హాజరైన కలెక్టర్, జడ్జి తదితరులు

రామగిరి, నవంబర్ 15 : కార్తిక పౌర్ణమిని పురస్కరించుకుని శుక్రవారం జిల్లాలోని ప్రముఖ శైవక్షేత్రాలు పోటెత్తాయి. హర హర మహాదేవ.. శంభోశంకర.. శివోహం.. స్మరణతో ఆలయాలు మార్మోగాయి. నల్లగొండలోని పానగల్ ఛాయ సోమేశ్వరాలయంలో అభిషేకాలు, ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు కిలోమీటరుకు పైగా బారులుదీరారు. అదే విధంగా ఇదే ఆలయంలో రాత్రి జ్వాలా తోరణం నిర్వహించారు. వీటికాలనీలోని శ్రీదేవి, భూదేవి సహిత వేంకటేశ్వరస్వామి ఆలయం, తులసీనగర్‌లోని భక్తాంజనేయ, చర్లపల్లిలోని డీవీఎం కళాశాల ప్రాంగణంలోని శివాలయం, బ్రహ్మగుట్టపై గల శివాలయం, ఒంటి స్తంభం సమీపంలోగల శివాలయం, కలెక్టరేట్ సమీపంలోని శివాలయం, బీట్ మార్కెట్‌లోని ఉమమహేశ్వర ఆలయం, రామగిరిలోని చంద్రమౌళిశ్వరాస్వామి కనుక దుర్గాలయం, క్రాంతినగర్ శివాలయం, కామేశ్వర్‌రావు కాలనీలోని శివాలయంలో ప్రత్యేక అభిషేకాలు, అర్చనలు చేశారు. పానగల్‌లో ఛాయా సోమేశ్వరాలయంలో రాత్రి నిర్వహించిన జ్వాలతోరణంలో కలెక్టర్ ఇలా త్రిపాటి, జిల్లా ప్రధాన జడ్జి నాగరాజు, ఏఎస్పీ రాములు నాయక్ దంపతులు, మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్‌రెడ్డి, ప్రముఖులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

- మాల్ : మండల కేంద్రంలోని సాయిబాబ ఆలయం, శివాలయంతో పాటు గొడకొండ్ల, మాల్, కుర్మేడ్, తీదేడు గ్రామాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయాల చైర్మన్లు ధనుంజయ, లక్ష్మణ్ పాల్గొన్నారు.
- మిర్యాలగూడటౌన్ : పట్టణంలోని చైతన్య నగర్‌లో గల కైలాసగిరి ఉమామహేశ్వర స్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. కార్యక్రమంలో ఆలయ కమిటీ అధ్యక్షుడు షరవిరాల నరసింహారావు, పానుగోతు ఛత్రపతినాయక్, సింగు రాంబాబు, కున్‌రెడ్డి నాగేందర్‌రెడ్డి, కోల సైదులు ముదిరాజ్, నాగుబండి విశ్వనాథం పాల్గొన్నారు.
- మిర్యాలగూడ రూరల్ : అవంతీపురం వేంకటేశ్వరస్వామి ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేసారు. పూజారులు కేకే.రామానుజా చార్యులు, గుంటూరు రాధాకృష్ణ పాల్గొన్నారు.
- అడవిదేవులపల్లి : మండల పరిధిలోని బౌద్ధమ ఆలయాల్లో ప్రధానార్చకుడు యడవెల్లి రఘురామశర్మ ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం అన్నదానంలో భక్తులు పాల్గొన్నారు.
- మిర్యాలగూడ : పట్టణంలోని బంగారుగడ్డ 31వ వార్డులో చిలుకూరు సక్కుబాయి ఆధ్వర్యంలో నిర్వహించిన కార్తిక దీపోత్సవంలో ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి, మాధవి దంపతులు పాల్గొని స్వామివారికి అభిషేకాలు, ప్రత్యేక పూజలు చేశారు.
- దామరచర్ల : మండలం పరిధిలోని వాడపల్లి శివారు కృష్ణా మూసీ సంగమం వద్ద భక్తులు కార్తిక పౌర్ణమి వేడుకలను భక్తశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం మీనాక్షీ అగస్త్యేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో దీపారాధన చేశారు. అదేవిధంగా లక్ష్మీనర్సింహ స్వామిని దర్శించుకొని అభిషేకాలు చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ కుందూటి సిద్ధయ్య, అర్చకులు పాల్గొన్నారు.
- మునుగోడు : మండల కేంద్రంలోని ప్రాచీన శివ రామాలయంలో భక్తులు దీపాలు వెలిగించి స్వామి వారికి అభిషేకం చేశారు.
- హాలియా : మండలంలోని పేరూరు స్వయంభూ సోమేశ్వరస్వామి ఆలయం, హాలియాలోని జడల రాజమలింగేశ్వర స్వామి, హాజారిగూడెంలోని శివాలయాల్లో భక్తులు పూజలు చేశారు. హాలియాలోని సాయి ప్రతాప్‌నగర్‌లోని తన నివాసంలో మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ దంపతులు కార్తీక పూజలు నిర్వహించారు.

అయ్యప్ప స్వామికి అభిషేకం

- పెద్దవూర : కార్తిక పౌర్ణమి సందర్భంగా మండలంలోని బట్టుగూడెం ఇష్టకామేశ్వరి ఆలయంలో శుక్రవారం అయ్యప్ప మహాపడి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా అయ్యప్ప స్వామికి అభిషేకం చేశారు. కార్యక్రమంలో గురుస్వాములు మునగాల రామారావు, రాజేశ్, కాసర్ల శంకర్, సైదిరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, పాల్గొన్నారు.
- వేములపల్లి : మండల కేంద్రంతో పాటు శెట్టిపాలెం, ఆమనగల్లు, సల్కునూరు గ్రామాల్లోని శివాలయాలు భక్తులతో కిక్కిరిశాయి.
- త్రిపురారం : మండలంలోని త్రిపురారం, నీలాయిగూడెం, బొర్రాయిపాలెం గ్రామాల్లో మహిళలు ప్రత్యేక పూజలు చేశారు. బీఆర్ఎస్ మండలాధ్యక్షుడు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, ముడిమల్ల బుచ్చిరెడ్డి, ఎల్లయ్యస్వామి, మాజీ ఎంపీపీ గౌరవ సలహాదారు అనుముల శ్రీనివాస్‌రెడ్డి, రాంబాబు పాల్గొన్నారు.

ఆలయాల అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే వీరేశం

- నకిరేకల్ : ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి కృషి చేస్తుందని ఎమ్మెల్యే వేముల వీరేశం అన్నారు. కార్తిక పౌర్ణమి సందర్భంగా పట్టణంలోని రామలింగేశ్వరస్వామి ఆలయంలో శివలింగానికి పాలాభిషేకం చేసి ప్రత్యేక పూజలు చేశారు. మున్సిపల్ చైర్మన్ చౌగోని రజిత శ్రీనివాస్, శివాలయం చైర్మన్ ఉప్పల రమేశ్, నకిరేకల్ మాజీ సర్పంచ్ రాఘవరెడ్డి, మాజీ ఎంపీపీ వెంకన్న, కౌన్సిలర్లు పాల్గొన్నారు.
- కట్టంగూర్ : మండలంలోని శివాంజనేయ లక్ష్మీ నరసింహ స్వామి, లక్ష్మీనారాయణ, శ్రీసాయి మణికంఠ ఆలయాల్లో అభిషేకాలు నిర్వహించారు. కార్యక్రమంలో అర్చకులు నర్సింగోజు భిక్షమాచారి, శ్రీనివాస శర్మ, భక్తులు పాల్గొన్నారు.
- నార్కట్‌పల్లి : మండలంలోని చెర్వుగట్టు పార్వతీ జడల రామలింగేశ్వరస్వామి ఆలయంలో భక్తులు కార్తిక దీపాలు వెలిగించి పూజలు చేశారు. ముఖ్య అతిథులుగా జాయింట్ కలెక్టర్ శ్రీనివాస్ ఇందిర దంపతులు, జిల్లా జ్యుడీషియల్ మెజిస్ట్రేట్ శిరీష, మొబైల్ మెజిస్ట్రేట్ సౌందర్య స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. భక్తులు సత్యనారాయణ స్వామి వ్రతాలు నిర్వహించారు.
- చిట్యాల : మండల వ్యాప్తంగా శివాలయాల్లో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. స్థానిక శివాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ రంగా వెంకటేశ్వర్లు ఏర్పాట్లు చేశారు.
- శాలిగౌరారం : మండలంలోని వల్లాల గ్రామంలో గల పార్వతీ రామలింగేశ్వరస్వామి ఆలయంలో మహిళలు పూజలు చేశారు. పూజారి వావిలాల రామలింగయ్యశర్మ ప్రసాదాలు అందించారు.
- కేతేపల్లి : మండల పరిధిలోని ఇనుపాముల, గుడివాడ గ్రామాల్లో గల శివాలయాల్లో పూజలు చేసేందుకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

మిర్యాలగూడ : 31వ వార్డులో స్వామివారికి పూజలు చేస్తున్న ఎమ్మెల్యే బీఎల్ఆర్ దంపతులు

హాలియాలో పూజలు నిర్వహిస్తున్న మాజీ ఎమ్మెల్యే నోముల భగత్ కుమార్ దంపతులు

వాడపల్లి కృష్ణా, మూసీ సంగమం వద్ద దీపాలను వెలిగించి వదులుతున్న భక్తులు

పెద్దవూర : అయ్యప్పస్వామికి అభిషేకం నిర్వహిస్తున్న భక్తులు

మిర్యాలగూడ టౌన్ : చైతన్యనగర్‌లో కైలాసగిరి ఉమా మహేశ్వరస్వామి ఆలయంలో భక్తుల రద్దీ

నార్కట్‌పల్లి : భక్తులతో కిక్కిరిసిన చెర్వుగట్టు పుణ్యక్షేత్రం

త్రిపురారంలో దీపాలు వెలిగిస్తున్న మహిళలు

చేప పిల్లలేవి?

- ఎదురు చూస్తున్న మత్స్యకారులు

శాలిగౌరారం ప్రాజెక్టు

శాలిగౌరారం, నవంబర్ 15 : మత్స్యకారుల సంక్షేమాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రభుత్వం వంద శాతం సబ్సిడీతో ఇచ్చే చేప పిల్లల పంపిణీ ఎప్పుడు చేస్తారోనని మండల మత్స్యకారులు ఎదురు చూస్తున్నారు. జిల్లాలోనే ప్రసిద్ధి గాంచిన శాలిగౌరారం ప్రాజెక్టులో చేపపిల్లలు నేటికీ వదలక పోవడంతో మత్స్యకార్మికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. మండల పరిధిలో వందల కుటుంబాలు చేపల వృత్తిపైనే ఆధారపడి జీవిస్తున్నారు. ప్రస్తుతం చెరువుపై దశరాలు వ్యవస్థ లేకపోవడంతో మత్స్యకారులే స్వయంగా నిత్యం చేపలు పడుతూ ఉపాధి పొందుతున్నారు. గత ప్రభుత్వం ఆగస్టు, సెప్టెంబర్ మాసంలోనే చెరువులో ఉచిత చేపపిల్లలను వదలగా.. ప్రస్తుతం నవంబర్ పూర్తి కావస్తున్నా చేప పిల్లలు వదులకపోవడంతో మత్స్యకారులు అయోమయంలో ఉన్నారు.

గతేడాది 8లక్షల చేప పిల్లలు పంపిణీ

గతేడాది రవ్వ, బొచ్చె రకం చేప పిల్లలు సుమారు 8.61లక్షలు ప్రాజెక్టులో వదిలారు. జిల్లా అధికారులు ప్రత్యేక చొరవ తీసుకొని ఈ ఏడాది కూడా అదేవిధంగా చేపపిల్లలను వదిలి మత్స్యకారుల కుటుంబాల్లో వెలుగులు నింపాలని కోరుతున్నారు.

చోరీ కేసులో ఇద్దరు అరెస్ట్

వివరాలను వెల్లడిస్తున్న దేవరకొండ డీఎస్పీ గారిబాబు

గుర్రంపోడ్, నవంబర్ 15 : చోరీ కేసులో ఇద్దరు వ్యక్తులను పోలీసులు అరెస్టు చేశారు. డీఎస్పీ గిరిబాబు శుక్రవారం విలేకరుల సమావేశంలో నిందితుల వివరాలు తెలియజేశారు. ఈ నెల 9వ తేదీన మండలంలోని ఏరెడ్లగూడెం గ్రామంలో వంటెద్దు రాంరెడ్డి ఇట్లో చోరీ జరిగింది. రూ.60వేలు నగదు, బంగారం చోరీకి గురైందని ఫిర్యాదు మేరకు స్థానిక పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. కాగా శుక్రవారం ఉదయం నిందితులు దేవరకొండ వైపు బస్సులో వెళ్తున్నారన్న సమాచారంతో పోలీసులు తనిఖీ చేపట్టగా అములూరు స్టేజి వద్ద బస్సు ఆగగానే వడ్డే రామంజనేయులు, వడ్డే గోపాల్ అనే వ్యక్తులు దిగి పారిపోయే ప్రయత్నం చేశారు. పోలీసులు పట్టుకొని విచారణ చేయగా ఎరెడ్లగూడెంలో చేసిన చోరీని ఒప్పుకున్నారు. దీంతో పాటు ఇటీవల చేసిన పలు చోరీలకు సంబంధించిన వివరాలు కూడా తెలుపడంతో కేసు నమోదు చేసి వారి వద్ద నుంచి బంగారు బ్రాస్ లెట్, రూ.60 నగదు, బంగారు మాటీలు, దిద్దులు, పుస్తెల తాడు, సెల్ ఫోన్లు రికవరీ చేశారు. మొత్తం రికవరీ చేసిన సొమ్ము విలువ సుమారు రూ.3.50లక్షలు ఉంటుందని తెలిపారు. కేసు ఛేదనలో పనిచేసిన సీఐ ధనుంజయ గౌడ్, ఎస్ఐ మధు, సిబ్బంది హేమ నాయక్, భాస్కర్, నర్సింహ, సత్యనారాయణను ఎస్పీ, డీఎస్పీ అభినందించారు.

తెంగాణ సాయుధ పోరాట యోధుడు లచ్చయ్య మృతి

పెద్దారపు లచ్చయ్య (ఫైల్)

మిర్యాలగూడ రూరల్, అనంబర్ 15 : మండల పరిధిలోని గూడూరు గ్రామానికి చెందిన తెలంగాణ సాయుధ పోరాట యోధుడు పెద్దారపు లచ్చయ్య శుక్రవారం అనారోగ్యంతో మృతి చెందాడు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే జూలకంటి రంగారెడ్డి, సీపీఎం జిల్లా కార్యదర్శి ముదిరెడ్డి సుధాకర్‌రెడ్డి లచ్చయ్య మృతదేహానికి నివాళులర్పించి కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి వెంట డబ్బీకార్ మల్లేశ్, నూకల జగదీశ్ చంద్ర, వీరెల్లి వెంకటేశ్వర్లు, రవినాయక్ ఉన్నారు.

18న నల్లగొండకు బీసీ కమిషన్ రాక

నల్లగొండ, నవంబర్ 15 : ఈ నెల 18వ తేదీన నల్లగొండకు బీసీ కమిషన్ రానున్నట్లు బీసీ అభివృద్ధి అదికారి రమేశ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 10 నుంచి సాయంత్రం 4 గంటల వరకు కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో కమిషన్ చైర్మన్ నిరంజన్‌తో కూడిన బృందం అందుబాటులో ఉండనున్నందున బీసీ కులాల వారు ఆర్థిక, ఇతర ప్రయోజనాలను దృష్టిలో పెట్టుకొని వినతులు చేయవచ్చని సూచించారు. బీసీ సామాజిక, ఆర్థిక స్థితిగతులు పరిశోధించి ఆర్థిక ప్రయోజనాలను పెంపొందించడం, వృత్తులు, ఇబ్బందులను అధ్యయనం చేయడానికి కమిషన్ వస్తున్నట్లు పేర్కొన్నారు.

నేడు 'నల్లగొండ జిల్లా సమగ్ర స్వరూపం' పుస్తకావిష్కరణ

రామగిరి, నవంబర్ 15 : నల్లగొండ జిల్లా సమగ్ర స్వరూం పుస్తకావిష్కరణ ఈనెల 16న నిర్వహిస్తున్నట్లు కవి పున్న అంజయ్య శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాణ సారస్వత పరిషత్తు ఆధ్వర్యంలో ఉదయం 10 గంటలకు స్థానిక ఎన్జీ కళాశాలలో కార్యక్రమం చేస్తున్నట్లు పేర్కొన్నారు. తెలంగాణ సారస్వత పరిషత్ అధ్యక్షుడు ప్రొ. ఎల్లూరి శివారెడ్డి, ముఖ్య అతిథిగా ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి తదితరులు వస్తున్నట్లు తెలిపారు.

'ప్రభుత్వ విద్యను బలోపేతం చేయాలి'

రామగిరి, నవంబర్ 15 : ప్రభుత్వ విద్యా వ్యవస్థను బలోపేతం చేసి అందరికీ నాణ్యమైన, గుణాత్మక విద్యను అందించాలని విద్యా పరిరక్షణ కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా కేంద్రంలో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. విద్యా పరిరక్షణ కమిటీ రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి ప్రొఫెసర్ లక్ష్మీ నారాయణ మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు, యూనివర్సిటీలు బలోపేతం కావాలంటే ప్రైవేటు రంగాన్ని ప్రభుత్వం ప్రోత్సహించవద్దని సూచించారు. డీటీఎఫ్ రాష్ట్ర అధ్యక్షుడు ఎం సోమయ్య మాట్లాడుతూ నూతనంగా ప్రభుత్వం ఏర్పాటు చేసిన ఇంటిగ్రేటెడ్ పాఠశాలల వల్ల ఎలాంటి ప్రయోజనం ఉండదని విమర్శించారు. ప్రభుత్